RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | శుక్రవారం | పేజీలు : 6
సంపుటి : 4, సంచిక : 11 | డిసెంబర్ 12, 2025 | వెల : రూ.3-00




4లో..

"నమస్తే" కార్యక్రమాన్ని

సద్వినియోగం చేసుకోండి

# 'విత్తన' బిల్లు విత్‌డ్రాల్..

- ☐ చేసుకోవాల్సిందే..: కేటీఆర్ డిమాండ్
- ☐ కేంద్ర ప్రభుత్వ బిల్లును తిరస్కరిస్తున్నామని స్పష్టం
- ☐ విదేశీ విత్తనాలకు ట్రయల్స్ లేకుండానే అనుమతి ప్రమాదకరం
- ☐ రాష్ట్రాల అధికారాలు హరించే సెంట్రల్ డ్రాఫ్ట్‌పై బీఆర్ఎస్ తీవ్ర అభ్యంతరం



**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కొత్త విత్తన బిల్లును బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ బిల్లు రైతు ప్రయోజనాలకు విరుద్ధంగా, కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడే విధంగా రూపొందించబడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. విత్తనాల ధరల నుండి నకిలీ విత్తనాల నియంత్రణ వరకు ప్రతి అంశంలో కూడా రైతు హక్కులను బలహీనపరిచే నిబంధనలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. గురువారం కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ బిల్లులో నకిలీ విత్తనాలను కట్టడి చేసే అంశంపై ఎలాంటి స్పష్టత లేదన్నారు. నష్టపోయిన రైతు ఎప్పుడు, ఎలా నష్టపరిహారం పొందాలి అనే విషయంపై కూడా గ్యారంటీ లేకపోవడం ఆందోళనకరమని చెప్పారు. విత్తనాల ధర నిర్ణయించే హక్కును పూర్తిగా కేంద్రం, కార్పొరేట్ కంపెనీల వైపుకు మళ్లించడం వల్ల రాష్ట్రాల అధికారాలు దాదాపు రద్దయిపోతాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

**- కేంద్ర ఆధిపత్యం సరికాదు**

విదేశీ విత్తనాలకు ఎలాంటి ఫీల్డ్ ట్రయల్స్ లేకుండా నేరుగా దేశీయ మార్కెట్లోకి ప్రవేశించేందుకు మార్గం సుగమం చేయబడడం వలన, దేశీయ బయోసేఫ్టీ, విత్తన సార్వభౌమత్వం ప్రమాదంలో పడుతుందని కేటీఆర్ హెచ్చరించారు. రైతులు సంప్రదాయంగా సాగు చేసుకునే స్థానిక విత్తనాల భద్రతకు బిల్లులో ఏ హామీ కనిపించడం లేదని కూడా పేర్కొన్నారు. ఈ బిల్లుతో రాష్ట్రాల వ్యవసాయ యూనివర్సిటీలు, పరిశోధనా సంస్థలు, వ్యవసాయ శాఖలు పూర్తిగా పక్కన పడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రాలకు ప్రాధాన్యత లేకుండా విత్తనాల అంశంపై కేంద్రం ఆధిపత్యం ప్రదర్శిం చడం రాజ్యాంగ సమతౌల్యాన్ని దెబ్బతీసే చర్య అని కేటీఆర్ విమర్శించారు.

రైతును కేంద్రంగా ఉంచి, రైతు ప్రయోజనాలే పునాది అయ్యేలా కొత్త విత్తన బిల్లును తీసుకురావాలంటూ కేటీఆర్ డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలు అందించిన కంపెనీలను తీవ్రమైన శిక్షలు, భారీ జరిమానాలు వేసి బాధ్యత వహించేలా చట్టం ఉండాలని సూచించారు. రైతుకు నష్టం జరిగినప్పుడు ఎకరానికి గరిష్ఠ దిగుబడి మేరకు నష్టపరిహారం నిర్దిష్ట సమయంలో అందేలా కఠిన నిబంధనలు ఉండాలని సవరణ ల్లో ప్రతిపాదించారు.త్వరలో మాజీ వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి, రైతులు, నిపుణుల అభిప్రాయాలను సంకలనం చేసి కేంద్రానికి మరిన్ని సూచనలు పంపుతామని కేటీఆర్ తెలిపారు. రైతు వ్యతిరేక విత్తన బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అమిత్ షా తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉన్నారు

- పార్లమెంట్‌లో వాగ్వాదంపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు
- ఎన్నికల సంస్కరణల చర్చలో ఉద్రిక్తత




**న్యూఢిల్లీ, వేద న్యూస్ :**

పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో లోక్‌సభలో చోటు చేసుకున్న వాగ్వాదం రాజకీయ తాపత్రయాన్ని మరింత పెంచింది. ఎన్నికల సంస్కరణలపై చర్చ జరుగుతున్న సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రసంగాన్ని ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అడ్డుకోవడం, అనంతరం ఇద్దరి మధ్య మాటల దాడి, ప్రతిదాడి సాగడం సంచలనంగా మారింది. దీనిపై రాహుల్ గాంధీ తాజా వ్యాఖ్యలు వివాదానికి కొత్త ముల్లు జోడించాయి. చర్చ సమయంలో అమిత్ షా అసహనంతో కనిపించారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఆయన మాట్లాడిన తీరు, ఉపయోగించిన భాష ప్రజలు గమనించారని విమర్శించారు. "పార్లమెంట్‌లో అమిత్ షా చాలా ఆందోళనగా కనిపించారు. చేతులు వణుకుతున్నాయి. ఆయన తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉన్నారు.

మిగతా 3వ పేజీలో..

# ఆధునిక పరిశోధనలకు కేంద్రంగా మారాలి

- ముఖ్యమంత్రి చంద్రబాబు
- విద్య, వైద్యం, ఔషధ రంగాల్లో క్వాంటం కంప్యూటింగ్ విస్తరించాలని సూచన
- గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదన
- దేశంలో తొలి క్వాంటం బయోమెడికల్ రీసెర్చ్ ఎకో సిస్టం ఆవిష్కరణకు దారితీసే అడుగు




**వేద న్యూస్, సుమలత:**

అమరావతిలో ఏర్పాటు కాబోయే క్వాంటం వ్యాలీ ప్రపంచస్థాయి ఆధునిక పరిశోధనలకు కేంద్రబిందువుగా ఎదగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. సాంకేతిక రంగంలో వేగంగా జరుగుతున్న మార్పులను

మిగతా 3వ పేజీలో..

# మెస్సీ ఈవెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదు



- సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం
- మెస్సీ హైదరాబాద్ పర్యటన పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమం
- ఉప్పల్ స్టేడియంలో డిసెంబర్ 13న ఎగ్జిబిషన్ మ్యాచ్

**హైదరాబాద్, వేద న్యూస్ :**

ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సీ హైదరాబాద్ పర్యటన పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమమని, దీనికి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యక్ష సంబంధం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని తిరిగి వస్తున్న సమయంలో పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ పర్యటనను ఒక ప్రైవేట్ సంస్థే నిర్వహిస్తోందని, ప్రభుత్వం అవసరమైన సాంకేతిక, భద్రతా సహకారం మాత్రమే అందిస్తుందని పేర్కొన్నారు. నగరానికి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుడు రావడం గర్వకారణమని అన్నారు. మెస్సీ హైదరాబాద్ పర్యటనలో తాను కూడా ఒక అతిథిగా మాత్రమే పాల్గొంటున్నానని సీఎం రేవంత్ తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ప్రత్యేకంగా ఈ ఈవెంట్‌కు ఆహ్వానించినట్లు వెల్లడించారు. ఢిల్లీలో కలిసిన పలువురు ప్రముఖులను కూడా ఈ కార్యక్రమానికి రావాలని కోరినట్లు తెలిపారు. మెస్సీ వంటి ప్రపంచ క్రీడా ప్రతిభా వంతుడు హైదరాబాద్‌కు రావడం రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపును తీసుకువస్తుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'మెస్సీ గోట్ ఇండియా టూర్'లో భాగంగా ఈ నెల 13న మెస్సీ హైదరాబాద్‌కు రానున్నారు. ఉప్పల్ స్టేడియంలో నిర్వహించనున్న ఎగ్జిబిషన్ మ్యాచ్‌కు ఆయన ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. ఈ మ్యాచ్‌లో మెస్సీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, విదేశీ క్రీడాకారులు, ఇతర ప్రముఖులు రెండు జట్లుగా విడిపోయి ఆటలో పాల్గొననున్నారు. క్రీడాభిమానులకు ఈ మ్యాచ్ విశేష ఆకర్షణగా మారనుందనే అంచనాలు ఉన్నాయి. మెస్సీ పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. స్టేడియం పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణ, సెక్యూరిటీ చెకింగ్, వీఐపీ ముమ్మర బందోబస్తు వంటి కార్యక్రమాలకు ప్రత్యేక బృందాలను నియమించారు. అంతర్జాతీయ ఆటగాడి పర్యటనలో ఎలాంటి అంతరాయం లేకుండా చూసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.

# కాంగ్రెస్ 'పవర్ షో'

- తిరుమలాయపాలెంలో తమ్ముడు నేలకొండపల్లిలో మేనల్లుడు
- ప్రచార వేగాన్ని రెట్టింపు చేసిన అధికార పక్షం

3లో..



వేద న్యూస్

శుక్రవారం డిసెంబర్ 12, 2025

## వెంకన్న ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు



**వేద న్యూస్, వరంగల్ :**

గ్రేటర్ వరంగల్ చౌర్బొలి ప్రాంతంలోని పద్మశాలి కల్యాణ మండపంలో గురువారం అయ్యప్ప స్వాముల కోసం ప్రత్యేక బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని పద్మశాలి కల్యాణ మండపం నిర్వాహకుడు కొంతం వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. గత పది సంవత్సరాలుగా అయ్యప్ప స్వాముల భక్తి, సేవా భావంతో ఈ బిక్ష కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తూ రావడం విశేషం. ఈ ఏడాది కూడా సుమారు 300 మంది అయ్యప్ప స్వాములు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్వాములందరికీ శ్రద్ధాభక్తులతో అన్నదానం, మరియు ఇతర అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక అయ్యప్ప స్వామిలు, భక్తులు, సభ్యులు ఈ కార్యక్రమంలో పాలుగోన్నారు

## వృద్ధురాలిని వీల్‌చైర్‌పై పోలింగ్ స్టేషన్‌కు

- తీసుకెళ్లిన కానిస్టేబుల్ రాధా కృష్ణ



**వేద న్యూస్, హవేలిఘనపూర్:**

మెదక్ జిల్లా హవేలిఘనపూర్ మండల పరిధిలో లింగసానిపల్లి నడవలేని స్థితిలో ఉన్న ఓ వృద్ధురాలిని వీల్‌చైర్‌పై పోలింగ్ స్టేషన్‌కు తీసుకెళ్లి ఆమె ఓటు హక్కు వినియోగించేందుకు సహాయం చేసిన మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ రాధాకృష్ణ చేసిన పని స్థానిక ప్రజల ప్రశంసలను అందుకున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదన్న భావనతో, తన విధి పట్ల నిబద్ధతగా వ్యవహరించిన రాధాకృష్ణ పని ప్రజల్లో పోలీసులపై మంచి అబి.ప్రాయాన్ని పెంచింది. సాధారణంగా పోలీసులు కఠినంగా ఉంటారనే అభిప్రాయానికి భిన్నంగా, మానవత్వం మరియు సేవా భావం కూడా వారిలో అంతర్లీనంగా ఉంటుందని ఈ సంఘటన మరోసారి రుజువైంది.ప్రజల కోసం పోలీస్ శాఖ చేసే నిస్వార్థ సేవకు ఇది ఒక అందమైన ఉదాహరణగా నిలిచింది.

## బిఆర్ఎస్ వార్డు సభ్యులు ఏకగ్రీవం



**వేద న్యూస్,శాయంపేట:**

మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో శాయంపేట బిఆర్ఎస్ తొమ్మిదో వార్డు అభ్యర్థి ఏకగ్రీవమైంది. శాయంపేట గ్రామంలో పద్నాలుగు వార్డులకు ఒక వార్డు తొమ్మిదవ వార్డు బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ముంజల నందిని నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తొమ్మిదిదవ వార్డు జనరల్ స్థానం కాగా ముగ్గురు పోటీలో ఉండగా బిఆర్ఎస్ కు మద్దతుతో నిలిచిన నందిని నాగరాజు మరో ఇద్దరు మద్దతు తెలిపి నామినేషన్ విడ్రా చేసుకున్నారు. దీంతో నందిని నాగరాజు ఎన్నిక అయ్యారు. వీరికి ఆరో శ్రీనివాస్ నందిని నాగరాజుకు ఎన్నిక పత్రాన్ని అందజేశారు. తన ఎన్నికకు సహకరించిన బిఆర్ఎస్ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు



**వేద న్యూస్, రుద్రూర్ :**

స్థానిక ఎన్నికలలో భాగంగా రుద్రూర్ మండల కేంద్రంలో ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి. మండలంలోని రుద్రూర్ గ్రామంలో పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రుద్రూర్ ఎస్సై సాయన్న ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అదేవిధంగా వైద్య ఆరోగ్య సిబ్బంది, విద్యుత్ అధికారులు అందుబాటులో ఉన్నారు. వికలాంగులకు, వృద్ధులకు గ్రామపంచాయతీ సిబ్బంది వీల్ చైర్ సహాయం తో పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చి ఓటు వేయించారు.

# కోర'పల్లె'కు సేవే లక్ష్యం



- నిండు మనసుతో ఆశీర్వదించి.. అవకాశమివ్వండి
- గ్రామ ప్రథమ పౌరుడిగా చక్కటి సేవలందిస్తా..
- ఫుట్ బాల్ గుర్తుకు ఓటేయండి: సర్పంచ్ అభ్యర్థి రవికుమార్ గౌడ్

**వేద న్యూస్, జమ్మికుంట:**

సేవే లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన తనను నిండు మనసుతో ఆశీర్వదించి.. ఫుట్ బాల్ గుర్తుకు ఓటేసి సర్పంచ్‌గా అవకాశమివ్వాలని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి పల్లె రవికుమార్ గౌడ్ కోరపల్లి గ్రామ ప్రజలను కోరుతున్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన క్యాంపెయిన్‌లో దూసుకెళ్తున్నారు. కోరపల్లి ప్రజలందరినీ కలుస్తూ.. ఆత్మీయంగా ఓటు అభ్యర్థిస్తున్నారు. కోరపల్లి గ్రామ ప్రజలకు చక్కటి సేవలు అందించడమే తన లక్ష్యమని రవి వెల్లడిస్తున్నారు.

**సేవకుడికి జనం మద్దతు**

దశాబ్ద కాలంగా నిత్యం ప్రజాసేవకే అంకితమైన పల్లె కుటుంబం.. నిరుపేదల కుటుంబాల్లో వెలుగులు నింపాలని లక్ష్యంతో పనిచేస్తున్నది. పల్లె కనకమ్మ-మొగిలయ్య తనయుడు పల్లె రవికుమార్ గౌడ్ కోరపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉండగా, ఆయనకు మద్దతు తెలపడం చక్కటి నిర్ణయం అవుతుందని పలువురు గ్రామస్తులు ఇప్పటికే తీర్మానించుకున్నట్టు సమాచారం. పల్లె మొగులయ్య-కనకమ్మ జ్ఞాపకార్థం పీఎంకే ఫౌండేషన్ స్థాపించిన పల్లె ప్రభాకర్ గౌడ్ గ్రామంలో అనేక నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసి ఆదర్శంగా నిలుస్తున్నారు. పల్లె వారసులు అంటే సేవకు మారుపేరు అనే విధంగా ఉంటారని పలువురు చెబుతున్నారు. గుడి, బడి అనే తేడా లేకుండా గుడి నిర్మాణాలు చేపట్టి బడిలో విద్యా వాలంటీర్ల ఏర్పాటు చేసి.. నిరుపేద విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ విద్యను అందజేస్తూ.. వైద్యానికి డబ్బులు లేక ఆర్థికంగా బాధపడుతున్న బాధితులకు నెలనెలా పింఛన్లు వారి ఖాతాలో జమచేసి తమ ఉదారతను వారు చాటుకుంటున్నారు. అలాంటి కుటుంబం నుంచి వస్తున్న రవి కుమార్ గౌడ్.. పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ సోదరుడు.. కాగా, ఆయనను ఆదరించాల్సిన అవసరం ఆసన్నమైందని పలువురు పేర్కొంటున్నారు.

**జనం మధ్య ఉండే వారికే స్థానం**

సర్పంచ్‌గా.. సేవ చేసే నాయకుడు, సేవా గుణం నిండుగా ఉన్న వారు., ప్రజా సమస్యల పట్ల అవగాహన ఉన్న వారు, సమస్యల పరిష్కారానికి చొరవ చూపే వారు ఉంటే మంచిదని పెద్దలు చెబుతుంటారు. ఈ క్రమంలోనే ఆ కోవకు చెందిన నేత పల్లె రవి కుమార్ గౌడ్ అని, ఆయనకు ప్రజలు అండగా నిలవాలని రవి వర్గీయులు కోరుతున్నారు. సేవాతత్పరత కలిగిన పల్లె కుటుంబం నుంచి సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన రవి కుమార్ గౌడ్ వైపు కోరపల్లి గ్రామ మెజారిటీ ప్రజలు మొగ్గు చూపి అత్యధిక మెజారిటీతో గెలిపించే అవకాశాలు మెండుగా ఉండొచ్చనే వాదనలూ వినిపిస్తున్నాయి. ఇక ప్రచారంలో ఇప్పటికే సర్పంచ్ అభ్యర్థి రవి దూసుకెళ్తున్నారు. నిత్యం జనంతో మమేకమవుతూ.. ఫుట్ బాల్ గుర్తుకు ఓటేయాలని కోరుతూ.. ఆత్మీయంగా ఓటు అభ్యర్థిస్తూ.. ముందుకు సాగుతున్నారు.



## గ్రామ సమస్యలపై మేనిఫెస్టో విడుదల చేసిన సర్పంచ్ అభ్యర్థి

**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామ సర్పంచ్ అభ్యర్థి కత్తెరపాక మంజుల సుధాకర్,తమ కత్తెర, గుర్తు కు ఓటు వేసి గెలిపించండి మేము సర్పంచ్ గా గెలిచిన వెంటనే కోదురుపాక గ్రామ సమస్యలు, అభివృద్ధి,కోసం మేనిఫెస్టో విడుదల చేశారు. మేనిఫెస్టో ముఖ్య ఉద్దేశం,సి ఎస్ ఆర్ నిధులు తెప్పించి గ్రామాభివృద్ధికి శ్రీకారం చూడతాం,అన్నీ దేవాలయాల నిర్మాణం పూర్తి చేయడం,బస్ షెల్టర్ అలాగే పబ్లిక్ టాయ్లెట్ కాంప్లెక్స్ నిర్మాణం. బస్సులు గ్రామం సెంటర్ పాయింట్ కోఆపరేటివ్ బ్యాంక్, వాటర్ టాంక్ వద్ద ఆపుటకు సంబంధిత అధికారులతో ఉత్తర్వులు వచ్చేలాగ సంబంధిత మంత్రుల సహకారం కోసం సంప్రదిస్తాం, అఆడ బిడ్డ పుడితే సుకన్య పథకం ద్వారా 5000 డిపాజిట్ చేయడం జరుగుతుంది,అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడడం, గ్రామానికి 1 అంబులెన్స్ 1 వైకుంఠ రథం అలాగే 1 ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటుకు ప్రయత్నం.గ్రామానికి ఓపెన్ జిమ్ (వ్యాయామ శాలలు) ఏర్పాటుకు,గ్రామానికి బతుకమ్మ తెప్ప ఏర్పాటు చేస్తాం,గ్రంధాలయం, స్టడీ హాల్ ఏర్పాటుకు ప్రయత్నం, రైతు వేదికను పూర్తి స్థాయిలో వినియోగంలోనికి తీసుకు వస్తాం ప్రజలు ఫంక్షన్ హాల్ లాగా ఉపయోగించుటకు, స్వయం సహాయక మహిళా సంఘ భవన నిర్మాణం, ఎస్ సి, కమ్యూనిటి హాల్ నిర్మాణం, గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుల, మహనీయుల,సంఘ సంస్కర్తల, విగ్రహాలు ప్రతిష్టిస్తాం, ప్రజాలకొరకు ఒక ఇంటిగ్రాటెడ్, వెజిటేబుల్ మార్కెట్ ఏర్పాటుకు ప్రయత్నం చేస్తాం,గ్రామం లో గల యువతకు ఉపాది కల్పన, నైపుణ్య అభివృద్ధి, శిక్షణ విభాగం ఏర్పాటు. ఉచిత కంప్యూటరు శిక్షణ, పోటీ పరీక్షల శిక్షణ, తరగతులు నిర్వహించడం,గ్రామం లో చిన్న, కుటీర, మధ్య తరహా పరిశ్రమలు, పెట్టుకోడానికి ఆసక్తి గల యువతకు శిక్షణ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల, తరపున సబ్సిడీ లు పైన అవగాహన తరగతులు నిర్వహించడం. ఏర్పాటుకు లోన్లు ఇప్పించుటకు సహాయం చేయడం, గ్రామ క్రీడాకారుల కోసం ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడం, జరుగుతుంది తద్వారా వారికి గల అవసరాలు, ఆట వస్తువులు, మైదానం అన్నీ కూడా ఆ విభాగం ద్వారా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. ఎస్ సి, యువతీ, యువకుల, కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు తద్వారా ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు సహయం చేయడం. వ్యాపార, పారిశ్రామిక రంగంలో ఆసక్తి గలవారికి శిక్షణ ఇచ్చి చిన్న, మద్య తరహా, పరిశ్రమలు, పెట్టుకోడానికి సహకారం అందించడం, మత్స్య కారుల, కోసం చేపల, షాపుల నిర్వహణకు గాను శాశ్వత కాంప్లెక్స్, నిర్మాణానికి ప్రయత్నం.గౌడ, సోదరుల కోసం ఈత వనాలు, తాటి వనాలు, పెంపకం నిర్వహణ, సంరక్షణ కోసం ప్రయత్నం. యాదవ సోదరుల, కోసం ప్రతి సంవత్సరం ఉచితంగా గోర్లు, మేకల, కోసం హెల్త్ క్యాంపు, మందులు, పంపిణీ



.డ్రైనేజీల, నిర్వహణ నిర్మూలన, ఫాగింగ్, బ్లీచింగ్. మరమ్మతులు, దోమల, లేకుండా చేసే పనులు,గ్రామం లో గల ప్రతి వీధిలో 5 నుండి 10 చెత్త సేకరణ డబ్బాలు ఏర్పాటు, రహదారులు, అనుసంధాన దారులు శుభ్రత, మరమ్మత్తులు,మంచినీటి సరఫరా తో పాటు గ్రామానికి 2 మినరల్ వాటర్ ప్లాంట్ల, నిర్మాణం. ప్రజల ఆరోగ్యం/ సహకారం కోసం ప్రతి 3 నెలలకు ఒకసారి ఉచిత వైద్య శిభిరాలు.గ్రామం లో గల ప్రతి వీధి ముఖ్య కూడళ్ళలో సీసీ కెమెరా, లు ఏర్పాటు తద్వారా కమాండ్ కంట్రోల్,విభాగం ఏర్పాటుకు ప్రయత్నం. యువతీ, యువకుల, కోసం గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఉచిత ఆన్లైన్, సేవల విభాగం ఏర్పాటు తద్వారా పోటీ పరీక్షలు, ఉద్యోగాలు అప్లై చేసుకోవడం. గ్రామ సమాచారం తో వెబ్సైటు, అలాగే మొబైల్ యాప్, ఏర్పాటు చేయడం జరుగుతుంది. రైతులకు, వాణిజ్య పంటలు, మేలు రకం వంగడాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, వ్యవసాయం లో సాంకేతిక వినియోగం, యంత్రాల పైన శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. (కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ, సబ్సిడీ బ్యాంకు రుణం, దాతల సహాయం ) ద్వారా 500 కే డబ్ల్యూ, సామర్థ్యం గల సోలార్, పవర్ ప్లాంటు నిర్మాణం తద్వారా గ్రామ పంచాయతీకి ప్రతినెలా 3 లక్షల వరకు ఆదాయం సుమారు అయిదుగురికి (05) కి ప్రత్యక్షంగా ఉపాది కల్పించడానికి ప్రయత్నం చేస్తాం,టూరిజం డెవలప్మెంట్లో, బాగంగా డామ్ కు అనుకొని పార్కుల నిర్మాణానికి ప్రయత్నం తద్వారా ఇద్దరికీ ఉపాధి, కలిగే అవకాశాలు కలిగించే విదంగా గ్రామ అభివృద్ధి చేస్తాము అని అన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లపై డివిజనల్ పంచాయతీ అధికారీ పర్యటన



**వేద న్యూస్, కాసిపేట:**

మండలంలోని రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించేందుకు బెల్లంపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి కే. సతీష్ కుమార్ గురువారం ప్రత్యేక పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి విభజన కేంద్రాన్ని సందర్శించి, ప్రతి పోలింగ్ కేంద్రానికి పంపిణీ చేయాల్సిన సామాగ్రిని కేంద్రాల వారీగా సక్రమంగా విభజిస్తున్న విధానాన్ని పర్యవేక్షించారు. తదుపరి, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌గా ఏర్పాటు చేయనున్న కాసిపేట ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌ను సందర్శించి అక్కడి ఏర్పాట్లపై అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. పోలింగ్ రోజున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, లాజిస్టిక్స్ పంపిణీ పనులను పూర్తి స్థాయిలో జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు.ఈ పర్యటనలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, మండల పంచాయతీ అధికారి షేక్ సఫ్దర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా



**వేద న్యూస్,బోయినిపల్లి :**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోరెం గ్రామం నుండి సర్పంచ్ అభ్యర్థిగా జవ్వాజి విజయలక్ష్మి ధనుంజయ్, బరిలో ఉన్నారు. గత కొన్ని రోజులుగా గ్రామంలో ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తమ గ్రామ ప్రజలకు ఏప్పుడు అందుబాటులో ఉంటానని గ్రామ సమస్యలు పూర్తిగా తెలిసిన వాన్ని కావున గ్రామ ప్రజలు తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.కోరెం గ్రామంలో ఏవైతే పెండింగ్ పనులు ఉన్నాయో వాటిని సర్పంచ్ గా గెలిచిన అనంతరం గ్రామ సమస్యలు పరిష్కరిస్తానని గ్రామ అభివృద్ధి కి తోడ్పడుతానని ఆయన చెప్పారు

# అధికార పార్టీ మద్దతున్న సర్పంచులను గెలిపించాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



**వేద న్యూస్,ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు, కందికట్కూర్, ఓగులాపూర్,వల్లంపట్ల, వెల్జీపూర్, గొల్లపల్లి, వెంకట్రావుపల్లి, సోమారంపేట, రేపాక గ్రామాల్లో సర్పంచు అభ్యర్థులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అధికార పార్టీ వాళ్లనే సర్పంచులుగా గెలిపిస్తే గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి సాధిస్తాయన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపుల్లో ప్రాధాన్యతనిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఏమాత్రం పట్టించుకోలేదని, పంచాయతీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పంచాయతీల బలోపేతానికి చర్యలు చేపట్టిందని ఆయన చెప్పారు. అభివృద్ధి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి వాటిని అమలు చేస్తున్నదని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచు అభ్యర్థులు జేరిపోతుల పద్మ-పరశురామ్(పొత్తూరు),యాస శైలజ తిరుపతి (కందికట్కూర్), ముక్కిస వసంత-కేశవరెడ్డి(ఓబుళాపురం), నాయిని నవీన్ కుమార్ (వెల్జీపూర్), కడగండ్ల శిరీష-తిరుపతి (గొల్లపల్లి), చల్లా నవీన్ రెడ్డి (వెంకట్రావుపల్లె), కేతిరెడ్డి భారతమ్మ లక్ష్మారెడ్డి (సోమారంపేట), కాత మల్లేశం (రేపాక), ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఇరుమళ్ల నర్సయ్య, కొరిమె శ్రీనివాస్, ఎడ్ల సుగుణాకర్ రెడ్డి, తిరుపతి, కనక రాజు, దయాసాగర్,మల్లయ్య,శంకర్, పార్టీ నాయకులు అలువాల కోటి, ఎలగందుల ప్రసాద్, ఆకుల వెంకన్న,తీగల భాగ్యలక్ష్మి, బిగుల విజయ్, జంగిటి కొమురయ్య, న్యాత బాబు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ రహదారుల అభివృద్ధికి భారీ నిధుల విడుదల



**- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు మంత్రి అనిత ధన్యవాదాలు**

**- రాష్ట్రవ్యాప్తంగా 4 వేల కి.మీ. రోడ్లకు అభివృద్ధి పనులు**

**- 157 నియోజకవర్గాల్లో 1,229 రహదారులకు మంజూరు**

**- పాయకరావుపేట మండలానికి రూ.18.16 కోట్లు కేటాయించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**వేద న్యూస్, సుమలత :**

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్ధికి పంచాయతీరాజ్ - గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి భారీగా రూ.2,123 కోట్లు విడుదల చేసినందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు సహచర మంత్రులతో కలిసి ధన్యవాదాలు తెలిపినట్లు మంత్రి అనిత తెలిపారు. ఈ నిధుల విడుదలతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వైపుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ముఖ్యమైన అడుగు ఇది అని ఆమె పేర్కొన్నారు. పాయకరావుపేట నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యం లభించినట్లు మంత్రి అనిత వెల్లడించారు. మొత్తం 13 గ్రామీణ రహదారుల అభివృద్ధికి రూ.18.16 కోట్లు కేటాయించటం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయుక్తం కానుందని తెలిపారు. సాధారణ ప్రజల ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతో పాటు వ్యవసాయ, వాణిజ్య కార్యకలాపాలకు ఈ రహదారులు తోడ్పడనున్నాయని ఆమె అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఫేజ్ - 1 కింద విడుదలైన ఈ నిధులతో 26 జిల్లాల్లోని 157 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 4 వేల కిలోమీటర్ల మేర 1,229 రహదారులు బలోపేతం కానున్నాయని మంత్రి అనిత పేర్కొన్నారు. గ్రామీణ అగత్యాలకు అనుగుణంగా, ప్రతి ప్రాంతం లోపాలను పరిగణనలోకి తీసుకొని రహదారి పనులను ప్రాధాన్యంతో చేపడతామని తెలిపారు. గ్రామీణ రహదారుల అభివృద్ధి రాష్ట్ర పురోగతికి మూలస్తంభం అని, ఈ నిధుల విడుదల రైతులకు, గ్రామీణ ప్రజలకు పెద్ద ఊరట కలిగిస్తుందని మంత్రి అనిత అభిప్రాయ పడ్డారు. త్వరితగతిన టెండర్లు, పనుల ప్రారంభానికి సంబంధించి శాఖలతో సమన్వయం జరుపుతున్నట్లు తెలిపారు.


# ఆధునిక పరిశోధనలకు కేంద్రంగా మారాలి

దృష్టిలో ఉంచుకుని, క్వాంటం కంప్యూటింగ్‌ను విద్య, వైద్యం, ఔషధాల రూపకల్పన వంటి కీలక రంగాలలో వినియోగించే దిశగా రాష్ట్రం ముందుకు సాగాలని సూచించారు. ఈ ప్రయోజనాలన్నింటినీ అందించే ఎకో సిస్టం అమరావతిలో ఏర్పడాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రపంచ ప్రఖ్యాత పరిశోధనా సంస్థలతో కలిసి పనిచేస్తున్న పరిశోధకులు, విద్యావేత్తలు, పారిశ్రామిక వేత్తల ప్రతినిధి బృందంతో సీఎం సచివాలయంలో సమావేశమయ్యారు. వైద్యరంగంలో నూతన ఔషధాల రూపకల్పన, సంక్లిష్ట జీవచర్యలపై అధ్యయనం, మెటీరియల్ సైన్స్ రంగంలో ఆధునిక పరిశోధనలు చేయడానికి గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీ ఏర్పాటు చేయాలని బృందం ప్రతిపాదించింది. తాజా సాంకేతికతతో పరిశోధనలను వేగవంతం చేయగల సామర్థ్యం ఈ వ్యవస్థకు ఉందని వారు వివరించారు. దేశంలోనే తొలి క్వాంటం బయోమెడికల్ రీసెర్చ్ ఎకో సిస్టంగా అమరావతిలో ఈ ఫౌండ్రీ స్థాపన జరుగుతుందని బృందం వెల్లడించింది. భారతీయ పరిశోధకులు, స్టార్టప్‌లు, బయోటెక్ పరిశ్రమలు ప్రపంచ స్థాయి అవకాశాలు పొందేందుకు ఇది ఒక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. సాంకేతికంగా ఉన్నతమైన వాతావరణం, పరిశోధనలకు అవసరమైన ప్రత్యేక మౌలిక వసతులను క్వాంటం వ్యాలీ అందించగలదని వ్యాఖ్యానించారు. గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీ బృందం ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. ఆరోగ్యరంగంలో, ఔషధ పరిశ్రమలో, భవిష్యత్ పరిశోధనలలో క్వాంటం టెక్నాలజీ కీలక పాత్ర పోషించనుందని పేర్కొన్నారు. ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా అమరావతిలో అత్యాధునిక సైన్స్ ఎకో సిస్టం ఆవిర్భవిస్తోందని సీఎం భావించారు.

# సీఎం చంద్రబాబు 'కాఫీ కబుర్లు'

**- టీడీపీని పునర్వ్యవస్థీకరించే నూతన దిశ**

**- ప్రభుత్వ పథకాల ప్రచారంపై ప్రత్యేక దృష్టి**



**వేద న్యూస్, సుమలత:**

తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో పునరుద్ధరించి మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో 'కాఫీ కబుర్లు' పేరిట మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నాయకులతో ముఖాముఖి చర్చలు జరుపుతూ పార్టీ శిక్షణా కార్యక్రమాల అమలు, ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ దిశపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. నాయకులు తమ ప్రాంతాల్లో ఎలా పని చేస్తున్నారన్న అంశాన్ని కూడా సమగ్రంగా సమీక్షించారు. ఈ సమావేశంలో చంద్రబాబు పాత రోజులను గుర్తుచేసుకుంటూ పార్టీ ప్రారంభ దశలను నేతలతో పంచుకున్నారు. "ఎన్టీఆర్ కాలంలో ఎర్రటి ఎండలో చెట్ల కింద కూడా శిక్షణలు చేసేవాళ్లం. కష్టాలు ఎంత ఉన్నా సిద్ధాంతాలపై రాజీ పడలేదు. ఇప్పుడు ఏసీ గదుల్లో శిక్షణలు జరుగుతున్నాయి. అంటే పరిస్థితులు మారాయి, అవకాశాలు పెరిగాయి. ఈ మార్పులకు తగ్గట్టే నాయకులు తనలో నాయకత్వ లక్షణాలు, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి" అని ఆయన సూచించారు. పార్టీ భావజాలం, సిద్ధాంతాలను ప్రతి కార్యకర్తకు చేరవేయడం అత్యంత అవసరమని ఆయన పునరుద్ఘాటించారు.నాయకత్వ ప్రాముఖ్యతను వివరించిన చంద్రబాబు, బలమైన నేత ఉన్న నియోజకవర్గంలో పార్టీ ఓట్లు సహజంగానే పెరుగుతాయని తెలిపారు. "బలహీన నియోజకవర్గానికి మంచి నేతను ఇస్తే ఆ ప్రాంతం బలపడుతుంది. కానీ బలమైన స్థావరాన్ని బలహీన నేతకు ఇస్తే నష్టం తప్పదు. కాబట్టి ప్రతి నాయకుడు బాధ్యతతో, క్రమశిక్షణతో పని చేయాలి" అని ఆయన స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ, దీపం 2.0, స్త్రీశక్తి, తల్లికి వందనం వంటి పథకాల ప్రచారాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలనే సూచనలు కూడా చేశారు. గత ఐదేళ్ల పాలనపై విమర్శలు చేసిన చంద్రబాబు, 2019- 2024 మధ్య రాష్ట్ర వ్యవస్థలు నిర్వీర్యం కావడం వల్ల దెబ్బతిన్న పరిపాలనను తిరిగి గాడిన పెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏడాదికి పింఛన్లకే రూ.33 వేల కోట్లు కేటాయిస్తున్నామని వెల్లడించారు. "డబ్బుతో ఎన్నిక గెలవొచ్చని అనుకోవడం భ్రమ. మనం చేసే మంచి పనులను ప్రజలకు నిరంతరం వివరించాలి. పని చేయడం ఒక దశ అయితే, చేసిన పనిని విదంగా ప్రజలకు చేరవేయడం మరో దశ" అని చంద్రబాబు హితవు పలికారు. ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో బలాబలాలను విశ్లేషించి టీడీపీని మరింత పటిష్టం చేయాలని ఆయన సూచించారు.

# గ్రామ అభివృద్ధి లక్ష్యం

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎలికట్టి భరత్ రావు**

**- సొంత గూటికి చేరిన బిక్షపతి రావు**

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి:**



వేములపల్లి మండల కేంద్రంలోని లక్ష్మీదేవి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంతో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎలికట్టి భరత్ రావు గెలుపుకై కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి భరత్ రావు గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆయన గెలుపు నల్లేరు మీద నడకే అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించారు. గ్రామంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా కృషి చేస్తానని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎలికట్టి భరత్ రావు ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎలికట్టి భరత్ రావు మాట్లాడారు. గ్రామ అభివృద్ధి లక్ష్యమన్నారు. పార్టీలకు అతీతంగా పని చేస్తానని అన్నారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకుంటానని చెప్పారు. గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సబ్బు లింగారెడ్డి,సతీష్ రెడ్డి, వార్డ్ మెంబర్ అభ్యర్థి గంట నరసయ్య, వెంకన్న, పేరపాక సతీష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామానికి సేవ చేయడమే లక్ష్యం

**వేద న్యూస్,ఇల్లంతకుంట:**




రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి మడ్కడి -లావణ్య రవి ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది.గెలుపే లక్ష్యంగా ఇంటింటికి తిరిగి ఓటర్లను అభ్యర్థించి అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుపై వేసి గెలిపించగలరని వంతడుపుల గ్రామ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో చురుకుగా కష్టపడి పనిచేసే వారికి ఓట్లు వేయాలని ప్రజలకు మరో సారి విన్నవిస్తున్నామన్నారు.పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోసం పనిచేస్తా అని తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం నిధులు తీసుకువచ్చి అన్ని రంగాల్లో ముందుకు తీసుకుని వస్తానని తెలిపారు.గ్రామ అభివృద్ధి లక్ష్యంగా మీ ఊరి బిడ్డ మీ కొరకు గ్రామంలో అభివృద్ధి కొరకు ఎల్లవేళల అందుబాటులో ఉండి పని చేస్తాననీ మాటిస్తూ గ్రామానికి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తాను నా గ్రామ ప్రజల కోసం విద్య వైద్యం మంచినీటి సదుపాయం డ్రైనేజ్ మన గ్రామానికి అందుబాటులో ఉంటానని మాట ఇస్తున్న ప్రజల ఆశయాలు నెరవేర్చి అభివృద్ధి మా లక్ష్యం పారదర్శక పాలన గ్రామ అభివృద్ధి శుభ్రత మౌలిక వసతుల కృషి చేస్తా అని తెలిపారు.మీరు నన్ను బ్యాట్ గుర్తు పై ఓటు వేసి గెలిపించండనీ అభివృద్ధి పనులకు పట్టం కట్టండనీ ఓటర్లను కోరారు మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తు పై వేసి గెలిపిస్తే గ్రామా అభివృద్ధి చేస్తానని అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉన్నారు

దేశమంతా చూశింది. అడిగిన ప్రశ్నలకు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు, ఆధారాలు చూపలేదు" అని రాహుల్ వ్యాఖ్యానించారు. అంతేకాక మీడియా సమావేశానికి రావాలని విసిరిన సవాల్‌పైనా హోంమంత్రి స్పందించలేదని ఆరోపించారు. ఇదిలా ఉంటే, బుధవారం లోక్‌సభలో అమిత్ షా సుమారు 90 నిమిషాల పాటు మాట్లాడారు. ఓటర్ల జాబితా నవీకరణలో భాగంగా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్) జరుగుతోందని తెలిపారు. ఎన్నికల్లో ఓడిపోయినపుడు మాత్రమే ప్రతిపక్షాలు ఓటర్ల జాబితాపైనా సందేహాలు వ్యక్తం చేస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. "మీరు గెలిచినప్పుడు జాబితాలు ఖచ్చితంగా ఉంటాయి, కానీ ఓడిపోయినప్పుడు సమస్య ఉందని అంటారు. ఈ ద్వంద్వ ప్రమాణాలు అంగీకారమైనవి కావు" అని విమర్శించారు. రాహుల్ గాంధీ ఓటర్ల జాబితాలపై చేసిన వ్యాఖ్యలకూ షా తీవ్రంగా ప్రతిస్పందించారు. ఓటు చోరీని 'హైడ్రోజన్ బాంబు'గా అభివర్ణించడంపై మండిపడ్డ ఆయన, "కొన్ని కుటుంబాలు తరతరాలుగా ఓటు దొంగలు" అంటూ పరోక్షంగా నెహ్రూ - గాంధీ కుటుంబాన్ని ఎత్తి చూపారు. సభలోని ఈ వాగ్వాదం ఇద్దరి రాజకీయ ఘర్షణను మరింత పదును పెట్టినట్టైంది.

# కాంగ్రెస్ 'పవర్ షో'

**వేద న్యూస్, తిరుమలాయపాలెం :**

రెండో విడత గ్రామపంచాయతీ ప్రచారం ముగియడానికి కేవలం ఒకరోజు మాత్రమే మిగులుండటంతో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యకలాపాలను మరింత వేగవంతం చేసింది. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ నేతలు ఇంటింటికీ తిరిగి హడావిడి చేస్తూ ప్రజలతో నేరుగా మమేకమవుతున్నారు. తిరుమలాయపాలెం మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తమ్ముడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ముజాహిద్‌పురం, కాకరవాయి, బీరోలు, ఏలువారిగూడెం గ్రామాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. నేలకొండపల్లి మండలంలో మంత్రి మేనల్లుడు, క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి మంగాపురం తండా, అప్పలనరసింహాపురం, రాయగూడెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించి ప్రజల మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన ప్రచార సభల్లో వారు మాట్లాడుతూ... "పొంగులేటి శ్రీనివాస రెడ్డి నాయకత్వంలో పాలేరు అభివృద్ధి బాటలో వేగంగా దూసుకుపోతోంది. గ్రామ స్థాయిలో ఈ అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ , మిత్ర పక్షాలు బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులు గెలవాలి" అని పిలుపునిచ్చారు. మంత్రి పొంగులేటి తమ్ముడు ప్రసాద్ రెడ్డి.. మేనల్లుడు దయాకర్ రెడ్డి ఇద్దరూ ప్రచార రంగంలో దూకుడుగా దిగడంతో పాలేరు మొత్తం కాంగ్రెస్ శక్తి ప్రదర్శనతో కోలాహలంగా మారింది. గ్రామాల్లో కాంగ్రెస్ నేతల జోరు, ప్రజల్లో కనిపిస్తున్న ఉత్సాహం ఇవి రెండూ అధికార పార్టీకి అనుకూలంగా వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి.

వేద న్యూస్

శుక్రవారం డిసెంబర్ 12, 2025

## డీసీసీ అధ్యక్షుడు అయూబ్ ప్రచారం చేసిన చోట విజయం..!

**వేద న్యూస్, వర్ధన్నపేట :**




సర్పంచ్ ఎన్నికలలో వర్ధన్నపేట మండలం కాశా గూడా గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బల పరిచిన అభ్యర్థి ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆశీస్సుల తో మొహమ్మద్ రజాక్ 94 ఓట్ల మెజార్టీతో గెలు పొందడం జరిగినదని వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అయూబ్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నూతనంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికై కాషగూడలో ప్రచా రం చేసిన చోట గెలుపొందడం ఆనందంగా ఉంద న్నారు. ఈ సందర్భంగా కాశగూడ గ్రామ ప్రజలం దరికీ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయూబ్ కృతజ్ఞతలు తెలుపుకుంటూ సర్పంచ్ అభ్యర్థి రజాక్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## పెట్టుబడులకు ఓపెన్‌టెక్స్‌ను ఆహ్వానించిన మంత్రి

### - మంత్రి నారా లోకేష్

**వేద న్యూస్, సుమలత :**




ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి, ఐటి, డిజిటల్ ఆవిష్కరణల మంత్రి నారా లోకేష్, ఎంటర్‌ప్రైజ్ సమాచార నిర్వహణ మరియు కృత్రిమ మేధస్సులో ప్రపంచంలో అగ్రగామి అయిన ఓపెన్‌టెక్స్ సీనియర్ ఉపాధ్యక్షుడు జాన్ రాడ్కోతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆధునిక సాంకేతిక రంగాలలో పెట్టుబడుల అవకాశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో కృత్రిమ మేధస్సు, క్వాంటమ్ కంప్యూటింగ్, తదుపరి తరం డిజిటల్ సాంకేతికతల అభివృద్ధికి పెట్టుబడులు పెట్టాలని మంత్రి నారా లోకేష్ ఓపెన్‌టెక్స్‌ను ఆహ్వానించారు. రాష్ట్ర యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యం అందించేందుకు సంయుక్త నైపుణ్యాభివృద్ధి, ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలను ప్రారంభించాలనే ప్రతిపాదనను ఆయన ముందుంచారు. టియర్ -2 నగరాల్లో విస్తరణకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలను తమ ఎఐ - ఫస్ట్ వ్యూహంలో భాగంగా ఓపెన్‌టెక్స్ పరిశీలిస్తుందని జాన్ రాడ్కో వెల్లడించారు. అభివృద్ధి వేగం, పారదర్శక పరిపాలన, పెట్టుబడులకు అనుకూల వాతావరణం రాష్ట్రంలో ఉన్నాయని ఆయన ప్రశంసించారు. రాష్ట్రంలో ఆధునిక పరి శ్రమలు, కొత్త ఉద్యోగావకాశాలు, డిజిటల్ రంగ అభివృద్ధికి ఈ సమావేశం మైలురాయిగా నిలుస్తుందని, మంత్రి నారా లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## "నమస్తే" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

### - మేయర్ గుండు సుధారాణి



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

డి స్లడ్జింగ్ ఆపరేటర్లు సెప్టిక్ ట్యాంక్ వర్కర్లు"నమస్తే (నేషనల్ ఆక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఏకో సిస్టమ్) కార్యక్రమాన్ని సెప్టిక్ ట్యాంక్ ఆపరేటర్ లు సద్వినియోగం చేసుకోవాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో బుధవారం డి స్లెడ్జింగ్ ఆపరేటర్లు సెప్టిక్ ట్యాంక్ వర్కర్లకు నమస్తే కార్యక్రమం పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మల వ్యర్థాలు నిర్వహించే సిబ్బందికి నమస్తే కార్యక్రమం ఎంతో ఉపయుక్తమని అన్నారు. మాన్యువల్ పద్ధతికి పూర్తిగా చెక్ పెట్టి, డ్రైన్స్ నుంచి వ్యర్థాలను యంత్రాలతోనే తొలగించాలని. ఇది కార్మికుల భద్రతకు, పరిశుభ్రత ప్రమాణాలకు అత్యంత అవసరమని అన్నారు. డీ-స్లడ్జింగ్ కార్యకలాపాలను సురక్షితంగా, ప్రమాణాలతో నిర్వహించేందుకు ఎంపానెల్ చేసిన ఏజెన్సీ ద్వారా ఆపరేటర్లకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. మరింత సమర్థంగా సేవలు అందించేందుకు ప్రతి ఆపరేటర్‌కు మూడు వార్డులను కేటాయించి, ప్రతి మూడు నెలలకు ఒకసారి సెప్టిక్ ట్యాంకుల డీ-స్లడ్జింగ్ తప్పనిసరిగా చేపట్టేలా షెడ్యూల్ రూపొందిస్తున్నామని చెప్పారు. సెప్టిక్ ట్యాంకు ఆపరేటర్లు టోల్ ఫ్రీ నంబర్ 11420 పై ప్రజల్లో చైతన్యం కలిగించి ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సెప్టిక్ ట్యాంకు శుభ్రపరచుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. అధికారులు మరియు ఆపరేటర్లు సమన్వయంతో పనిచేసి నగరంలో పరిశు భ్రతను మెరుగుపరచాలని మేయర్ గుండు సుధారాణి సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎమ్ హెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఆస్కీ ప్రతినిధి డాక్టర్ రాజ్ మోహన్, సానిటరీ సూపర్వైజర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## 98వ రోజు అన్నదాన కార్యక్రమం

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**




లైఫ్ సేవర్ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో హ్యూమన్ రైట్ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు జి. రోజా చౌదరి మరియు వారి సోదరీమణులు శ్రీదేవి, నాగమణి వారి అమ్మ ఆరవ వర్ధంతి సంద ర్భంగా స్వయం కృషి మహిళ సొసైటీ వృదాశ్రమం ములుగు రోడ్ , హనుమకొండలో 98వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. లైఫ్ సేవర్ ఫౌండేషన్ తరుపున దాతల సహకారంతో ప్రతి రోజూ ఇదో ఒక అనదాశ్రమం, వృద్ధాశ్రమం, లేదా అంధుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైఫ్ సేవర్ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షుడు గన్నరుపు సంగీత్ కుమార్, సభ్యులు మునిగాల రామ్ ప్రసాద్, జన్ను సమ్మీ, మురళీధర్, ఎం. చందు, సతీష్, హారోం సన్నీ, శివ,మహేష్,జాన్, నరేంద్ర కుమార్, నందీష్, హమ్జద్, తదితరులు పాల్గొన్నారు.

## రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎడవల్లి కృష్ణ

**వేద న్యూస్, లక్ష్మీదేవిపల్లి :**



కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలం శేషగిరి నగర్ కి చెందిన కాంగ్రెస్ నాయకులు కొప్పుల రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎడవల్లి కృష్ణ కొప్పుల రమేష్ కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ ఓబీసీ అధ్యక్షులు ఫారెస్ట్ చారి,కొత్తగూడెం నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రభాకర్ రావును పోలీస్ స్టేషన్‌లో లొంగిపోవాలని సుప్రీం ఆదేశం

**వేద న్యూస్, హైదరాబాద్ :**



తెలంగాణలో భారీ రాజకీయ చర్చకు దారితీసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాష్ట్ర ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు గట్టి ఎదురుదెబ్బ ఇచ్చింది. నేడు శుక్రవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారుల ఎదుట బేషరతుగా లొంగిపోవాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దర్యాప్తులో ప్రభాకర్ రావు సహకరించకపోవడమే ఈ నిర్ణయం తీసుకునేందుకు కారణమని ధర్మాసనం పేర్కొంది. సిట్ అధికారులు తమ పిటిషన్‌లో ప్రభాకర్ రావు గతంలో మంజూరైన మధ్యంతర అరెస్ట్ ఉపశమనాన్ని ఉపయోగించుకుని దర్యాప్తుకు సహకరించడం లేదని ఆరోపించారు. ముఖ్యంగా కేసులో కీలక ఆధారంగా ఉన్న ఐఫోన్‌కు సంబంధించిన క్లౌడ్ ఖాతాల పాస్‌వర్డ్‌లను రీసెట్ చేసి, సమాచారాన్ని దాచిపెట్టారని సిట్ పేర్కొంది. ఈ నేపథ్యంలో ఉపశమనాన్ని రద్దు చేయాల్సిన అవసరం ఉందని వినతిపత్రం ద్వారా సుప్రీంకోర్టుకు వివరించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇరువైపుల వాదనలు విన్న అనంతరం ధర్మాసనం ప్రభాకర్ రావు రేపే విచారణాధికారుల ముందు లొంగిపోవాలని స్పష్టం చేసింది. కేసు దర్యాప్తును వేగవంతం చేయాలని, నిందితుడు పూర్తి సహకారం అందించాల్సిన అవసరముందని పేర్కొంది. విచారణలో ఆటంకాలు తొలగించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ధర్మాసనం భావించింది. అయితే, ప్రభాకర్ రావు లొంగిన తర్వాత దర్యాప్తు బృందం ఆయనను శారీరకంగా హింసించకూడదని సుప్రీంకోర్టు ప్రత్యేక సూచనలు జారీ చేసింది. న్యాయపరమైన ప్రక్రియను పారదర్శకంగా కొనసాగించాలని, కేసుకు సంబంధించిన సాక్ష్యాలను సమగ్రంగా విశ్లేషించాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు చుట్టూ చట్టపరమైన ఉచ్చు మరింత బిగుసుకున్నట్లుగా భావిస్తున్నారు.

## జనంతో మమేకమవుతూ..

**వేద న్యూస్, సుల్తానాబాద్:**






కాట్నపల్లి గ్రామ ప్రజలందరితో మమేకమవుతూ.. కత్తెర గుర్తుకు ఓటేయాలని కోరుతూ సర్పంచ్ అభ్యర్థి ఓగుల పూజ రాజేందర్ ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం క్యాంపెయిన్‌లో భాగంగా గ్రామ పెద్దలు, యువతీ యువకులతో పాటు ప్రజలందరినీ ఓట్లు అభ్యర్థించారు. సేవే మార్గంగా ముందుకొచ్చిన తమను ఆదరించి .. ఓట్లతో ఆశీర్వదించాలని ప్రతీ ఒక్కరినీ పేరుపేరున సర్పంచ్ అభ్యర్థి పూజ రాజేందర్ కోరారు. తమకు ఒక్క అవకాశం ఇవ్వాలని, సేవే తమ పథమని వారు వెల్లడించారు. గ్రామ ప్రజల శ్రేయస్సు, అభివృద్ధిని కాంక్షిస్తూ.. ముందుకొచ్చిన తమకు అండగా నిలవాలని ప్రజలను వినమ్రంగా కోరారు.

## బొప్పాపూర్ సర్పంచ్ గా సుమలత - కృష్ణ గెలుపు

**వేద న్యూస్, రుద్రూర్ :**



స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గురువారం రోజున విడుదలైన ఫలితాలలో రుద్రూర్ మండలం బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి నందిగాం సుమ లత - కృష్ణ గెలుపొందారు. బొప్పాపూర్ గ్రామంలో ఉంగరం గుర్తుకు 25, కత్తెర గుర్తుకు 521, బ్యాట్ గుర్తుకు 30, బాల్ గుర్తుకు 183 ఓట్లు పోలింగ్ అయ్యాయి.

## రుద్రూర్ లో సునీత - చంద్రశేఖర్ గెలుపు

**వేద న్యూస్, రుద్రూర్ :**

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రుద్రూర్ మండల కేంద్రంలో సర్పంచ్ బరిలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం నుండి ఇందూరు సునీత - చంద్రశేఖర్ సర్పంచ్ బరిలో నిలిచారు. ఎమ్మెల్యే పోచారం వర్గం నుండి బద్దం వసంత - సంజీవ్ రెడ్డి, బీజేపీ పార్టీ నుండి వాంకర్ మంజుల - రామ్ రాజ్ సర్పంచ్ బరిలో నిలిచారు. గురువారం విడుదలైన ఎన్నికల ఫలితాలలో ఇందూరు సునీత - చంద్రశేఖర్ ఉంగరం గుర్తుకు 3335 ఓట్లు, బద్దం వసంత - సంజీవ్ రెడ్డి కత్తెర గుర్తుకు - 1345 ఓట్లు, వాంకర్ మంజుల - రామ్ రాజ్ బ్యాట్ గుర్తుకు 1270 ఓట్లు పోలింగ్ అయ్యాయి. ఇందూరు చంద్రశేఖర్ ముచ్చటగా మూడోసారి 1990 ఓట్ల మెజారిటీతో సర్పంచ్ గా గెలుపొందారు.



## నేను ఏసీబీ ఇన్?ఫార్మర్?

**అనంతపురం వేద న్యూస్ :**

తాను ఏసీబీ ఇన్ఫార్మర్‌నంటూ బెదిరింపులకు దిగాడు గార్లదిన్నె మండలం కోటంకకు చెందిన సురేష్. ఏకంగా ఏసీబీ సీఐ హమీద్ ఖాన్ ఫొటోను వాట్సాప్ డీపీగా పెట్టుకుని.. దందాకి తెరలేపాడు. వ్యవసాయ శాఖ అనంతపురం ఏడీ అల్తాఫ్ అలీఖాన్‌ను బెదిరించాడు. ఈనెల 6వ తేదీన ఏడీఏకి ఫోన్ చేసి, తాను ఏసీబీ ఇన్ఫార్మర్‌నంటూ పరిచయం చేసుకున్నాడు. 'నువ్వు ఏం ఏం చేస్తున్నావో అన్నీ తెలుసు... ఎన్ఆర్ ఫర్టిలైజర్స్ కేసులో డబ్బు తీసుకుని సీజ్ చేసిన మూడు ఆటోలను వదిలేశావ్.. డబ్బు ఇవ్వకపోతే ఏసీబీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానం'టూ ఏడీఏను బెదిరించాడు.

# మేమున్నాం..

- పోలింగ్ కేంద్రాలకు వృద్ధులు, వికలాంగుల తరలింపు..
- వరంగల్ సిటీగార్డ్స్ పోలీసులకు ప్రజల అభినందనలు

**వేద న్యూస్, వరంగల్:**



తెలంగాణ పల్లెల్లో సర్పంచ్, వార్డు, సభ్యుల తొలి దశ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. వరంగల్ కమిషనరేట్ పరిధిలోని లింగాల ఘనపురం గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ లో కుందారం, కిష్ట గూడెం,చిటూర్,పటేల్ గూడెం, నవాబ్ పేట వాడ్డిచేల, కొత్తపల్లి, నేలపోగుల, వనపర్తి వద్ద పోలింగ్ కేంద్రాలకు.. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు, వికలాంగులను.. తమ ఓటును వినియోగించుకునేందుకు వరంగల్ సిటీ గార్డ్స్ పోలీసులు తరలిం చారు. ఈ సందర్భంగా పోలీసు వారికి పల్లె వాసులు అభినందనలు తెలిపారు

# కిట్స్ వరంగల్‌లో 'ఫొటో ఎగ్జిబిషన్'

- ఫొటోగ్రఫీ నైపుణ్యాలపై సాంకేతిక సెమినార్


**వేద న్యూస్, హన్మకొండ:**



కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్ లోని స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ ఫోటోగ్రఫీ , మీడియా క్లబ్ , స్వీయ-సాధికారత కార్యాచరణ ,స్వీయ-సాఫల్య కార్యకలాపాల లో భాగంగా గురువారం ఫొటోఎగ్జిబిషన్-2025 తో పాటు ఫోటోగ్రఫీ నైపుణ్యాలపై సాంకేతిక సెమినార్‌ను నిర్వహించింది. క్యాంపస్‌లోని సివిల్ సెమినార్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి వరంగల్‌లోని ఓరుగల్లు వైల్డ్‌లైఫ్ సొసైటీ (ఔల్స్) వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు ఇందారమ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన బి.టెక్ ఫోటోగ్రఫీ విద్యార్థులతో ఇంటరాక్టివ్ సెషన్‌లో పాల్గొని, ఫోటోగ్రఫీ కళ, శాస్త్రం గురించి అంతర్దృష్టులను పంచుకున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ.. ఫోటోగ్రఫీ అనేది "సున్నితమైన మాధ్యమంలో కాంతిని సంగ్రహించడం ద్వారా శక్తిమంతమైన చిత్రాలను రూపొందించే ఒక కళ, ఒక శాస్త్రం, సాంకేతికత" అని చెప్పారు. సాంకేతిక నైపుణ్యం, కళాత్మక దృష్టి, ఎడిటింగ్ నైపుణ్యాలు మరియు వన్యప్రాణులు, ప్రకృతి, పరిరక్షణ, పోర్ట్రెయిట్ ఫోటోగ్రఫీ వంటి ప్రధాన ఫోటోగ్రఫీ శైలులు వంటి కీలక అంశాలను నొక్కిచెప్పారు. దృశ్య ఆకర్షణను పెంచే రూల్ ఆఫ్ థర్డ్స్, సిమెట్రీ, బ్రైట్‌నెస్ మరియు కంపోజిషన్ ప్యాటర్న్‌ల వంటి ప్రాథమిక అంశాలను కూడా వివరించారు. ఫోటోగ్రఫీ పద్ధతులను ప్రదర్శిస్తూ, ఆకర్షణీయమైన కథలను చెప్పడానికి కెమెరాను వారి "మూడో కన్ను"గా ఉపయోగించి సృజనాత్మకతను అన్వేషించాలని విద్యార్థులను ప్రోత్సహించారు కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తన అధ్యక్షత ప్రసంగంలో.. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడాన్ని ప్రశంసించారు, విద్యార్థుల కెరీర్‌ను రూపొందించడంలో కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సానుకూల దృక్పథం ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. యువ మనస్సులను పెంపొందించడానికి, వారిని నూతన ఆవిష్కరణలకు ప్రేరేపించడానికి సంస్థ నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ కె. వేణుమాధవ్, ఫిజికల్ సైన్సెస్ హెడ్ డాక్టర్ హెచ్. రమేష్ బాబు, కోఆర్డినేటర్ డాక్టర్ పి. నాగార్జున రెడ్డి, ఫ్యాకల్టీ ఇన్‌చార్జ్, డాక్టర్ డి. ప్రభాకర చారి, అన్ని డీన్‌లు, తదితరులు దాదాపు 60 మంది విద్యార్థుల బృందం చురుకుగా పాల్గొన్నారు.

## అక్బర్ నగర్ గ్రామ సర్పంచ్ గా

# సీతారామ రాజు గెలుపు...



**వేద న్యూస్, రుద్రూర్ :**

రుద్రూర్ మండలంలోని అక్బర్ నగర్ గ్రామ సర్పంచ్ గా ముదునూరి సీతారామ రాజు గెలుపొందారు. గ్రామ సర్పంచ్ అభ్యర్థులుగా మరో ముగ్గురు పోటీ పడ్డారు. వీరి మధ్య హోరాహోరీగా జరిగిన పోరులో సీతారామ రాజు 386 ఓట్ల మెజారిటీ సాధించి విజయం సాధించారు. విజయం పట్ల ఆయన మద్దతుదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో విజయోత్సవాలు జరుపుకున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో చలి పంజా

**వేద న్యూస్ డెస్క్:**



తెలుగు రాష్ట్రాలపై చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. సాధారణం కంటే 7 డిగ్రీలు తక్కువగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవడంతో ప్రజలు చిన్నారుల నుంచి వృద్ధుల వరకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెల్లవారుజామున దట్టంగా కమ్ముకొనే పొగ మంచు ప్రయాణాలను బాగా ప్రభావితం చేస్తోంది. ముఖ్యంగా హైవేల్లో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక డ్రైవర్లు నెమ్మదిగా ప్రయాణించాల్సి వస్తోంది. ఈ తీవ్ర చలికి ఏజెన్సీ ప్రాంతాలు పూర్తిగా వణుకుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో పడిపోయాయి. మినుములూరు 4 డిగ్రీలు, అరకు 4.6, పాడేరు 6, చింతపల్లి 6.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మన్యం ప్రాంతాల్లో వరుసగా రెండో రోజు సింగిల్ డిజిట్ చలిగాలులు కొనసాగడంతో ప్రజలు గజగజలాడుతున్నారు. ఉదయం 10 గంటలైనా మంచు తెరలు తొలగకపోవడంతో గ్రామాలు మంచు ముసుగులో కనిపిస్తున్నాయి. సంగోడి పరిసర ప్రాంతాల్లోని పొలాల్లో మంచు గాజు ముక్కల్లా మారిపోవడం అక్కడి చలి తీవ్రతకు నిదర్శనం. ఇదే సమయంలో పాడేరు ఏజెన్సీ పర్యాటక ప్రాంతాలకు సందర్శకుల రద్దీ పెరిగింది. ఇక తెలంగాణలో కూడా చలి పట్టు మరింత బిగుస్తోంది. గురువారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వచ్చే ఐదు రోజుల పాటు తీవ్రమైన ఈశాన్య గాలులు వీచే అవకాశం ఉండడంతో చలి తీవ్రత ఇంకా పెరిగే అవకాశముందని తెలిపింది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదిలాబాద్, కోమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 - 4 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపారు. మధ్య తెలంగాణలో కూడా పరిస్థితి ఇదే రీతిగా ఉంటుందని అంచనా. హైదరాబాద్ సహా పరిసర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3%-%4 డిగ్రీలు తగ్గుతాయని నిపుణులు చెప్పుతున్నారు. పొడిగాలి, బలంగా వీచే ఈశాన్య గాలులు రాత్రి పూట చల్లదనాన్ని మరింత పెంచుతున్నాయని వాతావరణ శాస్త్రవేత్తలు విశ్లేషిస్తున్నారు. రాష్ట్రంలో అత్యల్ప ఉష్ణోగ్రత సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 5.6 డిగ్రీలుగా నమోదు కావడం ఈశాన్య గాలుల ప్రభావాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది.

# పంచాయతీల్లో ఏకగ్రీవాల వెల్లువ

- గ్రామీణ ప్రజాస్వామ్యం బలపాటు లేదా బలహీనత?
- ఏకగ్రీవాల పెరుగుదల వెనుక అసలు రాజకీయ వాస్తవాలు
- గ్రామీణ నాయకత్వం మారుతున్న తీరుతెన్నులు
- ప్రజాస్వామ్య పునాది అయిన పోటీ ఎక్కడ తగ్గిపోతోంది?

**వేద న్యూస్ డెస్క్:**

మొదటి విడత పంచాయతీ ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా కనిపించిన ఏకగ్రీవాల పరంపర ఈసారి కూడా రాజకీయ వర్గాలను, పరిశీలకులను ఉలిక్కిపడేలా చేసింది. వందల గ్రామాల్లో అభ్యర్థులు పోటీకి రావడం మానుకోవడం లేదా ప్రత్యర్థులను ఒప్పించి ఏకగ్రీవానికి మార్గం సుగమం చేయడం ఈ రెండు పరిస్థితులు గ్రామీణ ప్రజాస్వామ్యానికి కొత్త ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఏకగ్రీవం అనే పదం అక్షరార్థంలో శాంతి, ఏకాభిప్రాయం, అభివృద్ధి సంకల్పం వంటి సానుకూల భావనలను సూచించినా, వాస్తవ రాజకీయాల్లో దీని అర్థాలు మరింత సంక్లిష్టంగా, విభిన్న కోణాలపై ఆధారపడి ఉంటాయి.

గ్రామస్థాయి ఎన్నికల్లో ఏకగ్రీవాలు పెరగడానికి అనేక కారకాలు ఉన్నాయని పరిశీలకులు భావిస్తున్నారు. సామాజిక మైత్రీ, కుల ఆధారిత ఒప్పందాలు, ఆర్థిక లావాదేవీలు, శాంతి పరిరక్షణ పేరుతో అధికారపక్షాల ఒత్తిడిఇవన్నీ కలిపి ఏకగ్రీవానికి మార్గం వేస్తున్నాయని గ్రామీణ నాయకత్వం చెబుతోంది. చాలా గ్రామాల్లో పోటీ పడే అవకాశాలు కనిపిస్తోంది. అభ్యర్థుల ఉపసంహరణ వెనుక నిజమైన వాతావరణం ప్రజాస్వామ్యం ప్రకాశించే వేదిక కాదుబీ అది తరచుగా అధికార, ప్రభావం, ఒప్పందాల మేళవింపు.

ఏకగ్రీవాల పెరుగుదల గ్రామీణ నాయకత్వ నిర్మాణాన్ని కూడా ప్రభావితం చేస్తోంది. ప్రజల్లో గొప్ప మద్దతు ఉన్న నాయకులు కాకుండా, ప్రభావవంతులైన కుటుంబాలు, వర్గాలు తమ ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు ఏకగ్రీవాన్ని ఒక సాధనంగా ఉపయోగిస్తున్నట్లు అనిపిస్తుంది. నిరూపించాల్సిన అవసరం తప్పిపోతుంది. ఈ పరిస్థితి భవిష్యత్‌లో గ్రామస్థాయిలో నాయకత్వ నాణ్యత క్రమంగా క్షీణించే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రజాస్వామ్యం బలపడాలంటే ప్రతి గ్రామంలో ప్రజలకు ఎన్నో మార్గాలు, ఎన్నో అభిప్రాయాలు ఉండాలి. ఏకగ్రీవం ఆ అభిప్రాయాల వైవిధ్యాన్ని తగ్గిస్తుంది. అభివృద్ధి కోసం ఏకగ్రీవం మేలు చేస్తుందని కొందరు వాదించినా, ప్రజాస్వామ్యంలో అభివృద్ధి పోటీ వల్లే వస్తుందిబీ ప్రత్యర్థి భయం వల్ల కాదు. ఈ కారణంగా, పంచాయతీ ఏకగ్రీవాల పెరుగుదల ప్రజాస్వామ్యంలో పాల్గొనే హక్కులను క్రమంగా కుదించే ప్రమాదం ఉందనే అభిప్రాయం బలపడుతోంది. గ్రామీణ అభివృద్ధి అసలు లక్ష్యమైతే, పోటీని ప్రోత్సహించే వాతావరణం అవసరంబీ నియంత్రిత రాజకీయ ఏర్పాట్లు కాదు.

అందువల్ల, ఏకగ్రీవాల పరంపరకు రెండు ముఖాలు ఉన్నాయని స్పష్టమవుతుంది. ఒకవైపు గ్రామ శాంతి, ఐక్యత పేరుతో వచ్చిన సమన్వయం కనిపించినా, మరోవైపు ప్రజాస్వామ్య పరిధిలో పోటీ తగ్గిపోవడం భవిష్యత్ రాజకీయ వ్యవస్థకు హెచ్చరిక. గ్రామీణ రాజకీయం ఏ దిశలో సాగుతుందనే ప్రశ్నకు సమాధానం ఇప్పుడు ప్రభుత్వాలు, ప్రజలు, అభ్యర్థుల బాధ్యతపై ఆధారపడి ఉంది. ప్రజాస్వామ్యం ప్రజల చేతుల్లో బలపడాలిబీ ఒత్తిళ్లతో కాదు. ఏకగ్రీవం ఒక విజయం అని కాదు ఒక బాధ్యతగా భావించే సమయం ఇది.

# బ్యాలెట్‌లో అభ్యర్థి గుర్తు గల్లంతు

- నాగర్‌కర్నూల్‌లో పోలింగ్ నిలిపివేత
- వెల్దండ మండలంలో పదో వార్డులో చోటుచేసుకున్న లోపం



**నాగర్‌కర్నూల్, వేద న్యూస్ :**

నాగర్‌కర్నూల్ జిల్లాలోని వెల్దండ మండలంలో పంచాయతీ ఎన్నికల పోలింగ్‌లో గురువారం ఉదయం అవాంఛిత పరిణామం చోటుచేసుకుంది. కుప్పగండ్ల గ్రామ పంచాయతీలో పదో వార్డులో ఓటింగ్ మధ్యలోనే నిలిచిపోయింది. వార్డు సభ్యుడి స్థానానికి ముగ్గురు అభ్యర్థులు పోటీ చేస్తుండగా, ఎన్నికల సంఘం పంపిన బ్యాలెట్ పత్రాల్లో ఒక అభ్యర్థికి కేటాయించిన గుర్తు లేకపోవడం కలకలం రేపింది. యాదయ్య అనే అభ్యర్థికి కేటాయించిన గుర్తు బ్యాలెట్ పేపర్‌లో కనిపించకపోవడంతో ఓటర్లు ఆశ్చర్యపోయారు. ఓటింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే ఈ లోపాన్ని గమనించిన ఓటర్లు, పోలింగ్ ఏజెంట్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అభ్యర్థుల వివరాలు పూర్తిగా ఉన్నప్పటికీ గుర్తు లేకపోవడంతో ఎన్నికల ప్రక్రియలో తీవ్ర అనిశ్చితి నెలకొంది. అభ్యర్థి యాదయ్య ఈ విషయంపై వెంటనే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. లోపం నిజమని అధికారులు నిర్ధారించిన వెంటనే పోలింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. కొత్త బ్యాలెట్ పత్రాల పంపిణీ లేదా తదుపరి చర్యలపై మండల స్థాయి అధికారులు ఎన్నికల సంఘంతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. తొలి విడత ఎన్నికల మధ్యలో జరిగిన ఈ ఘటనపై అధికారులు సమగ్ర నివేదిక సిద్ధం చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి తప్పిదాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.

# రాష్ట్రవ్యాప్తంగా ముగిసిన తొలి విడత పంచాయతీ ఎన్నికలు

**హైదరాబాద్, వేద న్యూస్ :**



రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో గురువారం తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ శాంతియుతంగా ముగిసింది. పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. ఒంటి గంట వరకూ లైన్‌లో నిలిచిన ఓటర్లందరికీ తమ ఓటు వినియోగించే అవకాశం కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు అత్యంత ఉత్సాహంతో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించారు. ములుగు జిల్లాలో ఏటూరు నాగారం, గోవిందరావుపేట, తాడ్వాయి మండలాల్లోని 39 గ్రామపంచాయతీలలో సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఎన్నికలు జరిగాయి. ఏటూరు నాగారం మండలంలో 70.49 శాతం, గోవిందరావుపేట మండలంలో 70.27 శాతం పోలింగ్ నమోదైంది. తాడ్వాయి మండలంలో అత్యధికంగా 81.89 శాతం ఓటింగ్ నమోదై జిల్లా స్థాయిలో మంచి పాల్గొనివేత నమోదు అయింది. ఉదయం నుంచే ఓటర్లు వరుసగా వచ్చి ఓటు హక్కును వినియోగించడం గమనార్హమైంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కూడా పోలింగ్ శాతం విశేషంగా నమోదైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 82.26 శాతం పోలింగ్ జరగగా, జనగామలో 78.57 శాతం ఓటింగ్ కనిపించింది. ఆసిఫాబాద్‌లో 77.07 శాతం నమోదు కాగా, పెద్దపల్లి జిల్లాలో 82.27 శాతం పోలింగ్ జరిగింది. సంగారెడ్డి జిల్లాలో 84.71 శాతం ప్రజలు పోలింగ్‌లో పాల్గొన్నారు. హనుమకొండ జిల్లా 81.39 శాతం, నల్లగొండ 81.63 శాతం పోలింగ్ నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఓటర్ల ఉత్సాహంతో ఖమ్మం జిల్లా 86.95 శాతం పోలింగ్ నమోదు చేసి రాష్ట్రంలో ముందు వరుసలో నిలిచింది. సూర్యాపేట జిల్లా 89.69 శాతం ఓటింగ్‌తో అత్యధిక పోలింగ్ నమోదైన ప్రాంతంగా నిలిచింది. మహబూబ్ నగర్ జిల్లాలో 83.04 శాతం, మహబూబాబాద్ జిల్లాలో 86.99 శాతం పోలింగ్ జరిగింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో తొలి విడతగా 78.58 శాతం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 71.79 శాతం పోలింగ్ జరగ్గా, మొత్తం రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల భారీ పాల్గొనివేత కనిపించింది.

వేద న్యూస్

శుక్రవారం డిసెంబర్ 12, 2025

# భారత్‌కు ఘోర పరాజయం

**వేద న్యూస్ డెస్క్:**



ముల్లాన్‌పూర్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో భారత జట్టుకు ఘోర పరాజయం ఎదురైంది. పర్యాటక దక్షిణాఫ్రికా జట్టు 51 పరుగుల భారీ తేడాతో టీమ్ ఇండియాను చిత్తు చేసి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. ఈ ఓటమితో భారత జట్టు విజయాల పరంపరకు బ్రేక్ పడింది. సిరీస్‌లో తదుపరి కీలక మ్యాచ్ డిసెంబర్ 14న ధర్మశాలలో జరగనుంది.బౌలర్ల వైఫల్యం, డి కాక్ విధ్వంసం: ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బౌలింగ్ ఎంచుకున్నప్పటికీ, భారత బౌలర్లు పూర్తిగా విఫలమయ్యారు. ముఖ్యంగా, అర్ష్‌దీప్ సింగ్ మరియు జస్ప్రీత్ బుమ్రా వంటి ప్రధాన బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకోవడంతో దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 213 పరుగుల భారీ స్కోరు చేసింది. ఓపెనర్ క్వింటన్ డి కాక్ కేవలం 46 బంతుల్లో 90 పరుగులు చేసి భారత బౌలింగ్‌ను చీల్చి చెండాడాడు. చివర్లో డెనోవన్ ఫెరీరా (30 నాటౌట్) మరియు డేవిడ్ మిల్లర్ (20 నాటౌట్) ధాటిగా ఆడటంతో స్కోరు 200 మార్కును దాటింది. బ్యాటింగ్ కుప్పకూలింది: తిలక్ వర్మ ఒంటరి పోరాటం వృథా 214 పరుగుల కఠినమైన లక్ష్య ఛేదనలో భారత జట్టుకు ఆరంభంలోనే భారీ షాక్ తగిలింది. పవర్ ప్లేలోనే శుభ్‌మన్ గిల్ (0), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (5) తో పాటు అభిషేక్ శర్మ (17) వికెట్లను కోల్పోయి జట్టు పీకల్లోతు కష్టాల్లో పడింది. మధ్యలో హార్దిక్ పాండ్యా (20) తో కలిసి అక్షర్ పటేల్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేసినా, ఫలితం లేకపోయింది. అయినప్పటికీ, యువ సంచలనం తిలక్ వర్మ ఒంటరి పోరాటం చేస్తూ 62 పరుగులు సాధించాడు, కానీ మిగిలిన బ్యాటర్లు సహకరించకపోవడంతో భారత జట్టు 19.1 ఓవర్లలో 162 పరుగులకే ఆలౌట్ అయింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఓర్ట్‌నీల్ బార్ట్‌మన్ నాలుగు వికెట్లు పడగొట్టి భారత బ్యాటింగ్ నడ్డి విరిచాడు. లుంగి న్గిడి, మార్కో జాన్సెన్, లూథో సిపామ్లా తలా రెండు వికెట్లు పడగొట్టారు.

# పెళ్లి నమ్మకంతో లైంగిక దాడి

**వేద న్యూస్ డెస్క్:**




ఫేస్‌బుక్ పరిచయంతో మొదలైన సంబంధం చివరకు నేర ఆరోపణల దిశగా దూసుకెళ్లింది. పెళ్లి చేసుకుం టానని నమ్మించి యువతిపై లైంగిక దాడికి పాల్ప డ్డాడని ఆరోపణలు ఎదుర్కొం టున్న బంగ్లాదేశ్ 'ఏ' జట్టు క్రికెటర్ టోఫెల్ అహ్మద్ రైహాన్‌పై పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశా రు. ప్రస్తుతం ముందస్తు బెయిల్‌పై బయట ఉన్న ఈ యువ ఆటగాడు, నేరం రుజువైతే జైలు శిక్ష అనివార్యమవుతుంది. ఫిర్యాదుదారు యువతి అందించిన ఆధారాల్లో వారి ఫేస్‌బుక్ చాట్స్, హోటల్ గది బుకింగ్ డేటా, వైద్య పరీక్షల రిపోర్టులు ఉన్నాయి. ఇవన్నీ పరిశీలించిన తర్వాత మహిళలు, పిల్లలపై దాడుల నియంత్రణ చట్టంలోని సెక్షన్ 9(1) కింద టోఫెల్‌పై అధికారులు కేసు నమోదు చేశారు. తదుపరి విచారణ డిసెంబర్ 30న జరగనుంది.ఫేస్‌బుక్‌లో పరిచయం - ప్రేమ వల, వాగ్దానాలు, మోసం ఈ ఏడాది ఆరంభంలో ఫేస్‌బుక్‌లో టోఫెల్ ఒక యువతితో పరిచయం అయ్యాడు. కొద్ది రోజుల్లోనే ప్రేమపూర్వక సంభాషణలు మొదలై, అనుమతి లేకుండానే లైంగిక దాడి చేశాడని ఫిర్యాదులో పేర్కొంది. తర్వాత కూడా పలు మార్లు పెళ్లి పేరు మీద దాడులకు పాల్పడ్డాడని బాధితురాలు తెలిపింది.

# వరల్డ్‌కప్ జోష్ మొదలైంది

## - సూర్య చేతుల మీదుగా భారత తొలి టికెట్ విడుదల!




**వేద న్యూస్ డెస్క్:**

పురుషుల టీ20 ప్రపంచకప్ కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్న టికెట్లు చివరకు అందుబాటులోకి వచ్చాయి. నవంబర్ 25న పూర్తి షెడ్యూల్ విడుదల చేసిన ఐసీసీ డిసెంబర్ 11 సాయంత్రం 6:45 నుంచే టికెట్ల అమ్మకాలను ప్రారంభించింది. అయితే కో - హోస్ట్ అయిన భారతదేశంలో వరల్డ్‌కప్ తొలి టికెట్‌ను అనుకున్న సమయానికి ముందుగానే గ్రౌండ్‌లో విడుదల చేయడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. భారత్ - దక్షిణాఫ్రికా రెండో టీ20 మ్యాచ్ టాస్ ముగిసిన వెంటనే, మైదానం మీదే ప్రపంచకప్ టికెట్‌ను విడుదల చేశారు. కామెంటేటర్ రవి శాస్త్రి, టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కలిసి భారత్ - యూఎస్ఏ తొలి మ్యాచ్ అధికారిక టికెట్‌ను ఆవిష్కరించారు. ఇద్దరూ ఆ టికెట్‌తో పోజులిస్తూ అభిమానుల్లో వరల్డ్‌కప్ మేనియాను రెట్టింపు చేశారు. దక్షిణాఫ్రికా దిగ్గజం డేల్ స్టెయిన్, కెప్టెన్ మర్క్‌రమ్ కూడా తమ జట్టు మొదటి పోరు 'దక్షిణాఫ్రికా - కెనడా' మ్యాచ్ టికెట్‌తో కెమెరాకు పోజిచ్చారు. టీ20 వరల్డ్‌కప్ ఫిబ్రవరి 7 నుంచి భారత్ - శ్రీలంక సంయుక్త ఆతిథ్యంతో ప్రారంభం కానుంది. ఇరు దేశాల్లోని ఎనిమిది నగరాల్లో ఈ మెగా టోర్నీ జరగనుంది. టికెట్లు ఎలా బుక్ చేసుకోవాలి? ప్రపంచకప్ టికెట్లు కొనడానికి అభిమానులు లోకి వెళ్లాలి. ఈ లింక్‌పై క్లిక్ చేస్తే నేరుగా బుక్‌మైషో ఓపెన్ అవుతుంది. టికెట్ ధర రూ.100 నుంచి ప్రారంభమవుతుండడంతో మొదటి రోజు నుంచే అమ్మకాలు జోరుగా సాగుతాయని ఐసీసీ అంచనా వేస్తోంది.

గ్రూప్‌ల వారీగా జట్లు ఇలా

ఐసీసీ అర్హత సాధించిన 20 జట్లను నాలుగు గ్రూప్‌లుగా విభజించింది ప్రతి గ్రూప్‌లో ఐదు జట్లు చొప్పున.

గ్రూప్ 1: భారత్, పాకిస్థాన్, నెదర్లాండ్స్, నమీబియా, యూఎస్ఏ

గ్రూప్ 2: శ్రీలంక, ఆస్ట్రేలియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఒమన్

గ్రూప్ 3: ఇంగ్లండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, నేపాల్, ఇటలీ

గ్రూప్ 4: దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, (ఒక జట్టు పేరు చివర కోతపడి ఉంది అసలు జాబితాలో ఉండే 5వ జట్టు 'పాపువా న్యూగినియా' కావచ్చు. మీరే చెబితే నేను సరిదిద్దుతాను.) భారత్ గ్రూప్‌లో పాకిస్థాన్ ఒక్కటే పెద్ద జట్టు కావడంతో సూర్య సేనకు లీగ్ స్టేజ్ కొంత సులభంగా కనిపిస్తున్నప్పటికీ, శ్రీలంక గ్రూప్‌లో ఆస్ట్రేలియా ఉండడం వారి ప్రయాణాన్ని క్లిష్టం చేయనుంది. వరల్డ్‌కప్ జోష్ ఇదే వేగంతో కొనసాగుతుండగా, టికెట్ అమ్మకాలు మొదటి రోజే భారీ స్పందనతో హాట్ టాపిక్‌గా మారాయి.

# లియోనల్ మెస్సీ 'గోట్ టూర్'

**వేద న్యూస్ డెస్క్:**



ప్రపంచ ఫుట్‌బాల్ మహానటుడు లియోనల్ మెస్సీ భారత పర్యటనకు కౌంట్‌డౌన్ మొదలైంది. డిసెంబర్ 13, 14, 15 తేదీల్లో మూడు రోజులపాటు 'గోట్ ఇండియా టూర్ 2025'లో భాగంగా నాలుగు ప్రధాన నగరాల్లో పలు కార్యక్రమాల్లో మెస్సీ పాల్గొననున్నారు. ఆయనతో పాటు లూయిస్ సువారెజ్, రోడ్రిగో డే పాల్ కూడా ఈ టూర్‌లో ఉంటారు. పర్యటన చివరగా న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని మెస్సీ ప్రత్యేకంగా కలవనున్నారు. డిసెంబర్ 13 - కొల్‌కతా తెల్లవారుజామున 1.30 గంటలకు నగరానికి రానున్నారు. ఉదయం 9.30 నుంచి 10.30 వరకు మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం. 10.30 నుంచి 11.15 వరకు వర్చువల్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొనడం. 11.15 నుంచి 11.25 వరకు 'యువ భారతీ'కి చేరుకోవడం. 11.30 గంటలకు షారుఖ్ ఖాన్ పాల్గొనే ప్రత్యేక సమావేశం. 12 గంటలకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, సౌరభ్ గంగూలీ లతో స్టేడియంలో సమావేశం. 12 నుంచి 12.30 వరకు ఫ్రెండ్లీ మ్యాచ్, సన్మానం, ఇంటరాక్షన్. మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ ప్రయాణం. డిసెంబర్ 13 - హైదరాబాద్ రాత్రి 7 గంటలకు రాజీవ్ గాంధీ స్టేడియంలో జరిగే ఫ్రెండ్లీ మ్యాచ్‌లో పాల్గొనడం. ఈ మ్యాచ్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా ఆడనున్నారు. తర్వాత మ్యూజికల్ కాన్సర్ట్‌లో పాల్గొననున్నారు. డిసెంబర్ 14 - ముంబై 3.30 గంటలకు క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియాలో జరిగే పడేల్ కప్ ఈవెంట్‌లో పాల్గొనడం. 4 గంటలకు సెలెబ్రిటీ ఫుట్‌బాల్ మ్యాచ్. 5 గంటలకు వాంఖడే స్టేడియంలో ఛారిటీ ఫ్యాషన్ షో. డిసెంబర్ 15 - న్యూఢిల్లీ ప్రధాని నరేంద్రమోదీతో ప్రత్యేక భేటీ. 1.30 గంటలకు అర్జున్ జైట్లీ స్టేడియంలో మినర్వా అకాడమీ ప్లేయర్ల సన్మాన కార్యక్రమంలో పాల్గొనడం. మెస్సీ పర్యటనపై దేశవ్యాప్తంగా ఫుట్‌బాల్ అభిమానుల్లో భారీ ఉత్సాహం నెలకొంది. భారత ఫుట్‌బాల్ లో కొత్త ఉత్సాహాన్ని తెచ్చే టూర్‌గా దీనిని విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. మీకు కావాలంటే ౧ మెస్సీ హైదరాబాద్ మ్యాచ్‌కు సంబంధించిన పూర్తి డిటెయిల్స్ కూడా నేను ప్రత్యేకంగా సిద్ధం చేసి ఇస్తాను!

# అఖండ 2 ప్రీమియర్ షో టికెట్ ధరల పెంపు జీవోపై హైకోర్టు సస్పెన్షన్

**వేద న్యూస్ డెస్క్:**




అఖండ 2 ప్రీమియర్ షోల కోసం టికెట్ ధరలు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవోను హైకోర్టు సస్పెండ్ చేసింది. సినిమా విడుదలకు కొన్ని గంటల ముందు వచ్చిన ఈ కీలక తీర్పుతో ప్రభుత్వ నిర్ణయానికి తాత్కాలిక బ్రేక్ పడింది. టికెట్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ న్యాయవాది శ్రీనివాస్ రెడ్డి దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టు వెంటనే విచారణ నిర్వహించి, జీవోను అమలు చేయరాదని స్పష్టం చేసింది. దీనితో పాటు సినిమా నిర్మాణ సంస్థ, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు నోటీసులు జారీ చేసింది. అఖండ 2 సినిమా అసలు డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా, అనేక కారణాల వల్ల వాయిదా పడింది. చివరకు డిసెంబర్ 12ను రిలీజ్ డేట్‌గా ఫిక్స్ చేశారు. ప్రీమియర్ షోలను ఈ రాత్రే నిర్వహించేందుకు మేకర్స్ పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశారు. అయితే టికెట్ ధరల పెంపు సమస్యపై వచ్చిన హైకోర్టు తీర్పుతో ఇప్పుడు పరిస్థితి మరింత ఆసక్తికరంగా మారింది.

# ఓటీటీలోకి అల్లరి నరేష్ లేటెస్ట్ సినిమా

**వేద న్యూస్ డెస్క్:**

అల్లరి నరేష్ నటించిన '12ఏ రైల్వే కాలనీ' సినిమా నవంబర్ 21న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హారర్ - అద్భుత సంఘటనల నేపథ్యంతో తెరకెక్కిన ఈ చిత్రంలో నరేష్ తొలిసారిగా భయానక కథను ఎంచుకోవడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. నాని కసరగడ్డ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో కామాక్షి భాస్కర్ల కథానాయికగా నటించింది. ప్రముఖ రచయిత - దర్శకుడు పొలిమేర అందించిన కథతో సినిమా మీద ముందే ఆసక్తి పెరిగింది. టీజర్, ట్రైలర్‌ల దశలోనే ప్రేక్షకుల్లో కుతూహలం పెరిగింది. కామెడీ ఇమేజ్‌కు దూరంగా, సీరియస్ హారర్ పాత్రలోకి మారిన నరేష్ ఈ సినిమాతో కొత్త ప్రయోగానికి ప్రయత్నించాడు. అయితే విడుదల అనంతరం ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన వచ్చింది. కథనం సరికొత్తలా అనిపించలేదని, భయపెట్టే అంశాలు చూసినట్టుగానే ఉన్నాయని అభిప్రాయాలు వెల్లువెత్తాయి. ఫలితంగా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది.

# ట్రిపుల్ రేంజ్ కిక్ - రవితేజ-సురేందర్ రెడ్డి కాంబో మళ్లీ రిపీట్ కానుందా?



**వేద న్యూస్ డెస్క్:**

టాలీవుడ్‌లో స్టైలిష్ చిత్రాలకు ప్రతీకగా నిలిచిన దర్శకుడు సురేందర్ రెడ్డి, మాస్ మహారాజా రవితేజతో మళ్లీ చేతులు కలపబోతున్నారని ఫిల్మ్‌నగర్‌లో జోరుగా ప్రచారం సాగుతోంది. 'అతనొక్కడే'తో తొలి అడుగు వేసిన సురేందర్ రెడ్డి, రవితేజతో వచ్చిన 'కిక్' సినిమా ద్వారా భారీ గుర్తింపు సాధించాడు. ఆ ఎనర్జిటిక్ ఎంటర్‌టైనర్ తెచ్చిన విజయంతో 2015లో 'కిక్ 2' వచ్చినా, ప్రేక్షకులను ఆకట్టుకోలేక బాక్సాఫీస్ దగ్గర నిరాశపరిచింది. టైటిల్ సరికాదనే విమర్శ అప్పట్లో పెద్ద చర్చకు దారితీసింది. 'ఏజెంట్' ఘోర పరాజయం తర్వాత సురేందర్ రెడ్డి పూర్తిగా నిశ్శబ్దంలోకి వెళ్లిపోయినట్టు కనిపించింది. పవన్ కళ్యాణ్, చిరంజీవి వంటి స్టార్లతో సినిమాలు ప్లాన్‌లో ఉన్నట్టు ప్రచారం నడిచినా, ఆ ప్రాజెక్టులు ఒక్కటీ ముందుకు సాగలేదు. కొంత గ్యాప్ తీసుకుని, కొత్తగా ప్లాన్ రెడీ చేసిన దర్శకుడు, తాజాగా రవితేజకు కథ వినిపించాడని సమాచారం. వరుస ఫ్లాపుల్లో ఉన్నప్పటికీ కొత్త కాంబినేషన్లను ధైర్యంగా ప్రయత్నిస్తున్న రవితేజ ఈ కథకు వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు టాక్ వినిపిస్తోంది. ఇదే నిజమైతే, 'కిక్' ఫ్రాంచైజీకి మరొక భాగమై 'కిక్ 3' త్వరలో సెట్స్‌పైకి వెళ్లే అవకాశాలు ఉన్నాయి. అయితే గత భాగాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మించిన నందమూరి కళ్యాణ్ రామ్ ఇప్పుడు ఆ స్థాయి ఖర్చు పెట్టలేని పరిస్థితి ఉన్నట్టు పరిశ్రమ వర్గాల అభిప్రాయం. రవితేజ మార్కెట్, 'ఏజెంట్' తర్వాత సురేందర్ రెడ్డి మార్కెట్ పడిపోవడంతో, ఈ కాంబినేషన్ క్రేజ్ కొత్త సినిమా కోసం ఎంతవరకు పనిచేస్తుందో అనేది ఆసక్తికర అంశం. ప్రస్తుతం రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'లో నటిస్తున్నాడు. ఆ తర్వాత శివ నిర్వాణ దర్శకత్వంలో మరో సినిమా మొదలుకాబోతోంది. ఈ రెండు చిత్రాలు 2026లో రిలీజ్ కానుండటంతో, ఆ తర్వాతే రవితేజ - సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో 'కిక్ 3' మొదలయ్యే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. స్టైలిష్ యాక్షన్, మాస్ ఎనర్జీ కలయికగా నిలిచిన ఆ ప్రాజెక్టులు ఒక్కటీ ముందుకు సాగలేదు. కొంత గ్యాప్ తీసుకుని, కొత్తగా ప్లాన్ రెడీ చేసిన దర్శకుడు, తాజాగా రవితేజకు కథ వినిపించాడని సమాచారం. వరుస ఫ్లాపుల్లో ఉన్నప్పటికీ కొత్త కాంబినేషన్లను ధైర్యంగా ప్రయత్నిస్తున్న రవితేజ ఈ కథకు వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు టాక్ వినిపిస్తోంది. ఇదే నిజమైతే, 'కిక్' ఫ్రాంచైజీకి మరొక భాగమై 'కిక్ 3' త్వరలో సెట్స్‌పైకి వెళ్లే అవకాశాలు ఉన్నాయి. అయితే గత భాగాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మించిన నందమూరి కళ్యాణ్ రామ్ ఇప్పుడు ఆ స్థాయి ఖర్చు పెట్టలేని పరిస్థితి ఉన్నట్టు ఈ జంట మళ్లీ మ్యాజిక్ చేస్తుందా? 'ట్రిపుల్ రేంజ్ కిక్' ఇవ్వగలదా? అన్న చర్చ ఇండస్ట్రీ అంతటా హీట్ పెంచుతోంది

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073